# తెలుగు విభాగం అధిపతి సందేశం

## "దేశభాషలందు తెలుగు లెస్స"

సామాజిక శ్రేయస్సును కోరుతూ యువతరం విద్యావంతులుగా తయారైనపుడే ఉత్తమ సమాజం నిర్మింపబడుతుందని కొందరు ఆదర్శ అధ్యాపకులు ఆచార్య భావరాజు సర్వేశ్వర రావు గారు వ్యవస్థాపక సభ్యులుగా గాయత్రీ విద్యా పరిషద్ విశాఖ మహానగరంలో 1989 లో ఆవిర్భవించింది. నాటి నుండి డిగ్రీ విద్యార్థులకు తెలుగు బోధింపబడుతున్నది. డాక్టర్ ఉపద్రష్ట వేంకట సుబ్రహ్మణ్య సర్వమంగళేశ్వర శాస్త్రి , డాక్టర్ కందాళ కనక మహాలక్ష్మి తెలుగు విభాగంలో అధ్యాపకులతో ఆరంభమైంది.

ఈ విభాగమునందు మేజర్ రీసెర్చ్ ప్రోజెక్టు [MRP] గా అరకులోయలో గిరిజనుల ఆచారవ్యవహారములపై నిర్వహింపబడటం ప్రత్యేకంగా పేర్కొనతగినది . ఎన్నో భాషలు తెలిసిన సాహితీ సమరాంగణ సార్వభౌములు ప్రశంసించిన "దేశభాషలందుతెలుగు లెస్స" అనే సూక్తికి ఆదర్శం గా విద్యార్థులకు మాతృభాష పట్ల మక్కువ , సాహిత్యం పట్ల ఆసక్తి పెంపొందించే రీతిగా తరగతి బోధన తో పాటు వారం లో ఒకరోజు కొన్ని అంశములపై వక్తృత్వము , వ్యాస రచన నిర్వహించి " స్పర్ధయా వర్ధతే విద్యా" అనే సూక్తిని అనుసరించి పోటీ తత్వంతో యువతరం ముందడగు వేసే దిశగా బోధన సాగుతున్నది.

భాష ద్వారా ప్రగతి అనే లక్ష్యంతో విద్యార్థులను ప్రోత్సహించడానికి మైనర్ తెలుగును పాఠ్యాంశం గా కొందరు విద్యార్థులు ఐచ్ఛికం గా స్వీకరించారు .ఇది వారి భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుంది. తెలుగు ప్రత్యేక పాఠ్యాంశం [ BA Honors  Special Telugu ]గా బోధించడానికి ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి [APSCHE] మరియు Academic Council సభ్యుల ఆమోదంతో ఈ విద్యా సంవత్సరం నుండీ [2024-25] ప్రారంభింపబడటం ముదావహం . దీనితో పాటు సాంఖ్య టెక్నాలజీస్ వారు స్టైఫండ్ [Stipend] ఇస్తూ

కంప్యూటర్ నైపుణ్యములను నేర్పడానికి ముందుకు వచ్చింది. ఇది ప్రశంసార్హమైన సామాజిక సేవ గా పరిగణింపబడుతుంది.

భాషాసాహిత్యముల బోధన ద్వారా మాతృభక్తి , పితృభక్తి , గురుభక్తి , దేశభక్తి అనే ఉన్నత విలువలు యువతరంలో పెంపొందించడానికి శక్తివంచన లేకుండా కృషి చేయడానికి తెలుగు విభాగం పనిచేస్తుంది.